మెదక్, మార్చి 31 :

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం మరో నెల రోజుల పాటు కొనసాగునున్నది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వీబీజీ రామ్ జీ పథకం ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు కావలసి ఉండగా, దీనిని ఆయా రాష్ట్రాలు వ్యతిరేకిస్తుండడం, పశ్చిమ బెంగాల్, ఒడిశా, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో వచ్చే నెలలో ఎన్నికలు జరుగనుండడంతో పథకం అమలును ఒక నెల వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన ప్రకారం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచే సవరించిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాల్సి ఉండేది. కానీ మరో నెల రోజుల పాటు పాత పద్ధతిలోనే కొనసాగించాలని నిర్ణయించింది. ఏప్రిల్ నెల రోజులకు గాను రాష్ట్రానికి కేంద్రం రెండు కోట్ల పని దినాలను కేటాయించింది. అందులో భాగంగా జిల్లాకు 3 లక్షలకు పైగా పని దినాలను కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అయితే 2026-27 సంవత్సరానికిగాను పెద్దపల్లి జిల్లాలో 33.31 లక్షల పని దినాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొం దించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు.





బుధవారం 1-4-2026 పేజీలు : 8


# వచ్చే నెల నుంచి వీబీజీ రామ్ జీ




## ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

- ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలి
- గ్రామసభలను సమర్ధవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ (ప్రజాజ్యోతి ): 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేం దుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు.గ్రామ సభలను సమర్ధవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. ..

మిగతా 6లో...

## మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి

- విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిచాలి
- పాఠశాల, అంగన్వాడి కేంద్రాలపై సమగ్ర పరిశీలన-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

2 లో..



కొండాపూర్ ప్రజా జ్యోతి: జిల్లాలో విద్యా మరియు శిశు సంక్షేమ సేవల అమలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి వసతులు, సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు.మొదట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదుల పరిస్థితి, పరిశుభ్రత, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పాఠశాల పరిసరాలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి

**-విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి**

**-పాఠశాల, అంగన్వాడి కేంద్రాలపై సమగ్ర పరిశీలన-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**కొండాపూర్ ప్రజా జ్యోతి:**
జిల్లాలో విద్యా మరియు శిశు సంక్షేమ సేవల అమలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి వసతులు, సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు.మొదట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదుల పరిస్థితి, పరిశుభ్రత, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పాఠశాల పరిసరాలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. భోజనం బాగుందని విద్యార్థులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి పెట్టాలని సూచించారు.తదుపరి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని వంటగది, పరిశుభ్రత, పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలకు గుడ్డు మరియు ఇతర పౌష్టికాహారం అందుతున్నదా అని ఆరా తీశారు. చిన్నారుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సరైన మోతాదులో పోషకాహారం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, చల్లని వాతావరణం కల్పించాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, ఇండ్ల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.పిమ్మట మోనిన్ పరిశ్రమను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ పరిశ్రమలో అమలవుతున్న భద్రతా చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో వేణుగోపాల్, సర్పంచ్ అనంత్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రాజేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.



# రాకూల్(సెయింట్ గోబేన్) లో సిఐటియు ఘనవిజయం

**- ఈ విజయం కార్మికుల ఐక్యతకు నిదర్శనం, కార్మిక వర్గానికి అంకితం**

**- అన్ని రకాల హక్కులు, సౌకర్యాల సాధనకు సీఐటీయూ కట్టుబడి ఉంటుంది**



**జహీరాబాద్, మార్చి 31(ప్రజా జ్యోతి న్యూస్):** కవేలి చౌరస్తా వద్ద ఉన్న రాకూల్(సెయింట్ గోబెన్) పరిశ్రమలో గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో సీఐటీయూ ఘన విజయం సాధించింది, పోలయిన 43 ఓట్లకు గాను సిఐటియుకు 40 ఓట్లు రాగా, హెచ్ఎంఎస్ కు మూడు ఓట్లు మాత్రమే పడ్డాయి. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కార్య కర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుంటూ భారీ ఎత్తున సంబరాలు నిర్వహించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు యూనియన్ అధ్యక్షులు బీరం మల్లేష్ మాట్లాడుతూ ఈ విజయం కార్మికుల ఐక్యతకు నిదర్శన మని ఈ విజయాన్ని కార్మిక వర్గానికి అంకితం చేస్తున్నా మని ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల పట్ల ఈ విజయం కార్మిక హక్కుల సాధనకు కార్మిక వర్గ విజయాలకు సమస్యల పరిష్కారానికి ఊతమిస్తుందని ఎన్నడూ ఎక్కడా లేని విధంగా భారీ మెజారిటీ సాధించి పెట్టిన కార్మికులకు ధన్యవాదాలు అభినంద నలు తెలియ జేశారు. అంతేకాకుండా ఎన్నికల కంటే ముందు సిఐటియు కార్మిక వర్గానికి ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేరుస్తా మని అన్ని రకాల సమస్యలు హక్కుల సాధనకు సిఐటియు కట్టుబడి ఉంటుందని 43 ఓట్లకు 40 ఓట్లు రావడం చాలా గొప్ప విషయమని కార్మిక వర్గ ఐక్యతకు ఇది నిదర్శనం అని కార్మిక వర్గం కన్నెర్ర చేస్తే ఏ రకంగా ఉంటుందో ప్రత్యర్థి మోసం చేసే యూనియన్లకు యాజ మాన్యాలకు చెంప పెట్టుగా ఈ విజయం ఉంటుందని భావిస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నారాయణ వివిధ యూనియన్ల సిఐటియు ప్రధాన కార్యదర్శులు నర్సయ్య నరేష్ మహేశ్వర్ సందీప్ రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా పట్లోల విజయ్ మోహన్ రెడ్డి నియామకం

**జహీరాబాద్, మార్చ్ 31(ప్రజా జ్యోతి న్యూస్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితు లుగా నియమితులైన పట్లోల విజయ్ మోహన్ రెడ్డి కు శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా పేరున్న ఆయనకు ఈ పదవి దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్త మవుతోంది. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ నియామకం వల్ల పార్టీకి మరింత ఉత్సాహం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయ్ మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా డీజీ విసిట్ కార్యక్రమం

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా మరి డీజీ విసిట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ 3150 గవర్నర్ రాంప్రసాద్ ముఖ్య అతిథిగా, మొయినాబాద్ లేక్ డిస్టిక్ అధ్యక్షులు ఓదెల రాజ శేఖర్, ఏజి రవీంద్ర ముంపల మహీంద్రా అండ్ మహీంద్రా జహీరాబాద్ ప్లాంట్ ఇన్చార్జి అనిల్ మహేందర్ పాల్గొన్నారు.ముందుగా ఈ సంవత్సర కాలంలో రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్, వ్యక్తిగత వికాస నిపుణులచే కాలేజీ విద్యార్థులకు జరిగిన మోటివేషనల్ క్యాంప్, ఈ ఎన్ టి వైద్యులేచి జరిగిన స్క్రీనింగ్ క్యాంప్ మరియు ఇతర సేవా కార్యక్రమాల రివ్యూ సమావేశం జరిగింది. అనంతరం జరిగిన జాబ్ మేళాలో 78 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 27 మంది అభ్యర్థులు ఉద్యోగాలకి ఎంపిక కాబడ్డారు. ఈ ఎంపిక కాబడ్డ అభ్యర్థులకు రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రాంప్రసాద్ మరియు సదాశివపేట క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు , మొయినాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజశేఖర్, మహీంద్రా ప్లాంట్ ఇన్చార్జి అనిల్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సదాశివపేట చేస్తున్న కార్యక్రమాలను గూర్చి సంతృప్తి వ్యక్తపరిచారు ఇంకా ఈ క్లబ్ రాబోవు కాలంలో సదాశివపేట పరిసర ప్రాంతాలకు అవసరమైన ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని సదాశివపేట క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్ కుమార్ , కార్యదర్శి ఎలక్టెడ్ మఠం రాచన్న స్వామి, కోశాధికారి వేణు ముద్ర , ఉపాధ్యక్షులు చీల మల్లన్న దిడ్డికే వినోద్ డాక్టర్ చంద్రశేఖర్ సుధీర్ డైరెక్టర్లు గడిల అన్నపూర్ణ పురం రజనీ గారు పురం కృపాకర్ గారు మా శెట్టి ప్రవీణ్ బచ్చు సత్యనారాయణ చిలుకూరు నరేందర్ బలరాం రాజుగారు ముద్ర రాజకుమారి తంగడపల్లి లక్ష్మణ్ గారు ఎస్పి శరత్ నాగరాజు గౌడ్ మరియు మహీంద్రా కంపెనీ సంబంధించిన నిర్వాహకులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్.**



శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 30 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ గారు సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వేగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు

**- ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 31:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు (మాన్సూర్పూర్)లో అర్హులైన కే. లచ్చమ్మ, పూలమ్మ, సుజాత, సక్కమ్మల ఇళ్ల నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్తో కలిసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, షారుక్ ఖాన్, మహేష్ చౌహాన్, సురేఖ విట్టల్, సుబుర్, మైతాబ్, వివేకానంద, లక్ష్మణ్ తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంట మార్పిడితోనే అధిక దిగుబడులు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**

రైతులు ఒకే రకమైన పంటలు వేయకుండా పంట మార్పిడి విధానాన్ని పాటించాలని నాతనాయిపల్లి వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ సూచించారు. మంగళవారం నర్సాపూర్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఏటా ఒకే పంట వేయడం వల్ల నేల సారం తగ్గుతుందని, పంట మార్పిడితో భూమి సారవంతమై తెగుళ్ల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. ముఖ్యంగా మొక్కజొన్న తర్వాత పప్పుధాన్యాలు సాగు చేస్తే భూమిలో నత్రజని పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ దీపిక, ఏఈఓలు మోహన్, రుతు, తేజస్విని, లక్ష్మీ పాల్గొన్నారు.





# తప్పని బతుకుపోరువలసల గోశా

**-కల్హేర్. సిర్గాపూర్. కంగ్టి. నాగిలగిద్దా - మండలాల నుంచి చెరుకుకోత కొరకు వలసలు అధికం**

**-నివారణ చర్యలపై నిర్లక్ష్యం నీలి నిడలు-నిరుపేదలకు తప్పని ఉపాధి పోరు**

**-వలస పీడితుల్లో అత్యధికులు గిరిజనులే**









**కల్హే ర్. 31.మార్చి. శ్రీప్రజా జ్యోతి :**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం. అభివృద్ధిలో గాని పరిశ్రమలతో గాని అనుకూలత లేక ఇక్కడి హరిజన గిరిజన బలహీన వర్గాల ప్రజలు వలసజీవులుగా బతుకులుగా బతుకుతున్నారు. కారణం సరియైన పరిశ్రమలు లేకపోవడం వారికి ఉపాధి ఉండకపోవడం నీటి సౌకర్యం పూర్తిగా తగ్గిపోవడం గత గత కొన్ని శతాబ్దాల నుంచి ఇక్కడ ప్రజలు వలసయు జీవులుగా పరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక పరుగు జిల్లాలోని నిజామాబాద్ కోరుట్ల కరీంనగర్ వంటి జిల్లాలకు వెళ్లి అక్కడ చెరుకు కోత కొరకు వెళ్లడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుగుతున్న తతంగమే ఈ వలసలను ఆపడానికి కొద్ది గొప్ప ప్రభుత్వాలు కృషి చేస్తున్నప్పటికీ వలసలు ఆగడం లేదు కారణం వారికి సరైన సమయంలో కూలి దొరకకపోవడం వంటి కారణాలు కావచ్చు ప్రత్యేకంగా మండల కేంద్రమైన కలియరు సిర్గాపూర్ కమిటీ నాగలిగిద్ద మనూర్ న్యాల్కల్ గిరిజన తెగకు చెందిన ప్రజలు ప్రతి సంవత్సరం వలసలు వెళుతూ ఉంటారు ఇట్టి వాటిపై ప్రభుత్వం స్థానిక నాయకులు గట్టి చర్య తీసుకొని పని కల్పిస్తే వలసలు ఆగుతాయని విశ్లేషలకు అభిప్రాయం.వలస జీవులకు బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతవరకు చేయూత. నేటి ప్రభుత్వంలో వలసల కూలీలకు వలసల కథ మళ్లీ మొదటికేమారని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ గిరిజనుల భౌగోళిక పరిస్థితులు, సాగునీటి వనరుల లేమి, వర్షాధార పంటలపై ఆధారపడడం,పారిశ్రామికీకరణపై దృష్టి సారించకపోవడం వంటి కారణాలతో దశాబ్దాలుగా ఇక్కడి నిరుపేదలు వలస వెళ్లక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. వలసల బారిన పడుతున్న నిరుపేదల్లో అత్యధికులు గిరిజనులే కావడం విశేషం.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మొదలుకుని మార్చి వరకు ఇక్కడి నిరుపేదలు హైదరాబాద్, కర్ణాటక, కామారెడ్డి, కరీంనగర్ తదితర ప్రాంతాలకు వలస వెళ్లి చెక్కర కర్మాగారాలతో పాటు ఇతర పనులు చేసి ఆరు నెలల పాటు తమ జీవనానికి కావాల్సిన ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారు. పని చేయలేని పరిస్థితుల్లో ఉన్న వారు ఇంటి వద్ద ఉండి మిగతా కుటుంబ సభ్యులంతా వలస వెళ్లడం ఇక్కడ పరిపాటి. చాలీచాలని భూములకు తోడు వ్యవసాయానికి అనుకూలించని నేలలు కావడం చేత పంట చేతికి రావడం కూడా గగనమైన పరిస్థితుల్లో తమ కుటుంబాలను పోషించుకునేందుకు వలస వెళ్లక తప్పని పరిస్థితి.పెద్దగా సాగు నీటి వనరులు లేకపోవడంతో వర్షాధార పంటలతో వ్యవసాయాన్ని నెట్టుకురావాల్సిన దుస్థితి ఇక్కడి రైతులది. ఓసారి అతివృష్టి మరోసారి అనావృష్టి కారణంగా ఆశించిన స్థాయిలో పంటలు చేతికందకపోవడం ఇక్కడి రైతులకు శాపంగా మారింది. వ్యవసాయం కుంటుపడిన క్రమంలో చిన్న, సన్నకారు రైతులు సహా వ్యవసాయ కూలీలు వలసల వైపు మొగ్గు చూపాల్సి రావడం సహజంగా చోటు చేసుకుంటున్న పరిణామం. ఈ నేపథ్యంలో పదుల ఎకరాల భూములున్న వారు సైతం గ్రామాలను వదిలి బతుకుదెరువు వెతుక్కుంటూ ఇతర ప్రాంతాలకువలస వెళ్లిన సందర్భాలు లేకపోలేదు.**ప్రత్యామ్నాయం వైపు అడుగేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం:**ఏటా ఇక్కడి నుంచి కొనసాగుతున్న వలసలపై దృష్టి సారించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలవైపు అడుగులేసిందని చెప్పవచ్చు. కుటుంబ సభ్యులంతా వలస వెళ్తున్న క్రమంలో చదువుకునే విద్యార్థులు సైతం వారి వెంట వెళ్తుండటతో వారి చదువుకు అంతరాయం ఏర్పడుతుందనే విషయాన్ని గుర్తించిన కేసీఆర్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఏకంగా ఎనిమిది గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయగా అందులో నాలుగు ఎస్టీ గురుకులాలు కావడం గమనార్హం.వలసబారిన పడుతున్న విద్యార్థులకు గురుకులాల ఏర్పాటు పెద్ద ఎత్తున సాంత్వన కల్పించిందని చెప్పాలి. వలస వెళ్తున్నవారిలో కొద్దోగొప్పో భూములు కలిగిన వారికి స్థానికంగా సాగునీటి వనరులు అందుబాటులోకి తెచ్చిన పక్షంలో వ్యవసాయానికి పనికిరాని భూములు సైతం వ్యవసాయ యోగ్యం చేయడం ద్వారా చిన్న, సన్నకారు రైతులను వ్యవసాయం వైపు మళ్లించాలన్నది బీఆర్ఎస్ ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈ కారణం చేతనే కేసీఆర్ ప్రభుత్వం 1.65 లక్షల ఎకరాలకు సాగు నీరందించే బసవేశ్వర ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టడంతో పాటు ఎనిమిది చెరువుల నిర్మాణానికి పూనుకుంది.వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్, పంటకు గిట్టుబాటు ధర, మార్కెట్యార్డుల ఏర్పాటు వంటి కార్యక్రమాలు కూలీలుగా మారిన రైతులను తిరిగి వ్యవసాయదారులుగా నిలబెట్టిందనడంలో అతిశయోక్తి లేదు. అయితే ఇవే అంశాలు నారాయణఖేడ్ నియోజకవర్గంలో కొంత మేరకు వలసలు నివారించేందుకు ఉపయోగపడ్డాయని చెప్పవచ్చు.**వలసల నివారణపై కరువైన శ్రద్ధ:**అసెంబ్లీ ఎన్నికల ముందు వలసల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు అధికారం చేపట్టిన తర్వాత పెద్దగా చిత్తశుద్ధి కనిపించడం లేదు. ఈ ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమలు స్థాపిస్తామని హామీ ఇవ్వగా దాదాపు రెండున్నరేండ్లు గడుస్తున్నా ఒక్క అడుగైనా ముందుకు పడకపోవడం పాలకుల పనితనానికి నిదర్శనంగా చెప్పవచ్చు.వలసల నివారణ చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన బసవేశ్వర ఎత్తిపోతల పథకం, ఎనిమిది చెరువుల నిర్మాణ పనులు ముందుకు సాగకుండా 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారేందుకు ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చెప్పక తప్పదు. రైతాంగాన్ని ప్రోత్సహించేందుకు బీఆర్ఎస్ ప్రభు త్వం అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్ వంటివి ఏమేరకు అమలవుతున్నాయో అందరికీ తెలిసిందే. పదేండ్లు వ్యవసాయంపై మక్కువ పెంచుకున్న రైతు తిరిగి చెరుకు బండి తోలాల్సిన దుస్థితి దాపురించింది.ఈ పరిస్థితుల దృష్ట్యా సహజంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వలసలు అధికమయ్యాయనే అంచనా ఉంది. ఏదేమైనా వలసల నివారణకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ సాగు నీటి వనరులను అందుబాటులోకి తేవడంతో పాటు పరిశ్రమల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.**వలస బతుకులు మార్చాలి:**దశాబ్దాలుగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిరుపేదలు వలస వెళ్లి జీవ నం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఇక్కడి వలస బతుకులు మాత్రం మారడం లేదు. ఎన్నికలప్పుడు హామీలు ఇచ్చుడు తప్పా ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదు. వర్షాధార పంటలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులను ఆదుకునే దిశగా సాగునీటి వనరులు కల్పించాల్సిన అవసరం ఉంది. వలసల నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి. పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తే వలసలు కొంత వరకైనా తగ్గే ఆస్కారం ఉంటుంది. వలస కూలీల బతుకులు మారాలంటే కచ్చితంగా ఏ పెద్ద నాయకుడైన ఎవరైనా ముందుకు వచ్చి వారిని ప్రభుత్వం ద్వారా గుర్తించే విధంగా పని కల్పించడానికి పరిశ్రమలు స్థాపించడానికి సన్న గారు చిన్న కారు రైతులకు వ్యవసాయ అనుకూలంగా నీటి సౌభాగ్యత కలిగించడానికి ముందుకు సహాయ సహకారాలు అందించడానికి నడుము బిగించాలి.

# పరిశ్రమలో స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య**

**కొండాపూర్ ప్రజా జ్యోతిః**

మండలంలోని మాందాపూర్ గ్రామంలో సర్వ నెంబర్ 22 లో గల సుమారు భూమి 321 ఎకరాల భూమిని 200 మంది రైతులు గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారు. అట్టి భూమిని టీ జీ ఐ ఐ సి పేరు తో రైతుల భూములను తీసుకొని రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, భూములు ఇవ్వవలసి వస్తే 2013 చట్ట ప్రకారం పరిహారం మార్కెట్ రేటుకు మూడు రేట్లు కలిపి ఇవ్వాలి.ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. ఉన్నాయి.కబ్జాలల్లో ఉండి కాస్తులల్లో వారికి కూడా నష్టపరిహారం అందేలా చూడాలని,గతంలో పట్టా పాస్ పుస్తకాలు సర్టిఫికెట్లు ఉన్న భూప్రక్షాళన వచ్చిన తర్వాత కొన్ని పేర్లు రికార్డులలో లేవు కనుక వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలి గ్రామంలో ఉన్నటువంటి రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగాన్యాయం చేకూరాలని 2013 చట్ట ప్రకారము నష్టపరిహారం చెల్లించాలని,



ప్రభుత్వ ప్రైవేటు సంస్థ నిర్మిస్తే అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్, మండల నాయకులు బాబురావు,సందీప్, ఆంజనేయులు, రైతులు నరసింహులు,చంద్రయ్య, రవి, గోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్

**కల్హే ర్. 31.మార్చి. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ కు. లోని. లబ్ధిదారులు.పిట్ల నారాయణ. గుడిపల్లి వెంకటరెడ్డి . మంగళవారం నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారికి చెక్కులను అందించడం జరిగింది . ఆయన మాట్లాడుతూ మండలానికి చెందిన నియోజకవర్గానికి చెందిన బలహీన ఎవరైనా సరే అర్హత ఉండి తమ ఆరోగ్య సమస్యలు ఏర్పడిన ఏదైనా సంబంధించిన ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని. ప్రతి ఒక్క లబ్ధిదారుడు ముఖ్యమంత్రి సహాయనిధిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మైనార్టీ సెల్ ఎండి తాహిర్. కల్హే ర్ వార్డ్ మెంబర్ పిట్ల శంకర్ సీనియర్



నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం

**-పదవి విరమణ పొందుతున్న అధికారులు ఎస్ఐ మొగులయ్య, ఆర్ఎస్ఐ ఖధీరుద్దీన్, పిసి శ్రీనివాస్ రెడ్డిలను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : మార్చి 31ః**
జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో మొగులయ్య (ఎస్ఐ), ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ), శ్రీనివాస్ రెడ్డి (పీసీ)లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మొగులయ్య, ఎస్ఐ – – (1987) సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, ఉమ్మడి జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, సమర్ధవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్స్పెక్టర్‌గా ఎదగడం వారి కృషికి నిదర్శనం అన్నారు. నారాయణఖేడ్, సంగారెడ్డి, జోగిపేట, వంటి పోలీసు స్టేషన్‌లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు. సయ్యద్ ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ--1983) సంవత్సరంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, కంమాండెంట్ రైటర్ గా, డిఎస్పీ రైటర్ గా, ఆర్.ఐ రైటర్ గా, ఉమ్మడి మెదక్ జిల్లాలోని సాధారణ విధులను నిర్వహిస్తూ తనకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించారని తెలిపారు. సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా, ఉన్నతాదికారుల నుండి రివార్డ్ లను అందుకుంటూ, అంచెలంచెలుగా పదోన్నతులు పొంది ఆర్మ్డ్ సబ్-ఇన్స్పెక్టర్ హోదాకు చేరడం వారి ప్రతిభకు నిదర్శనం అన్నారు. శ్రీనివాస్



రెడ్డి (పీసీ - 1993) సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, ఉమ్మడి మెదక్ జిల్లాలోని సాధారణ విధులు, రైల్ వే లో సైతం సమర్థవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు. మొగులయ్య (ఎస్ఐ), ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ), శ్రీనివాస్ రెడ్డి (పీసీ) లు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రిటైర్మెంట్ అనంతరం వారికి ఆయురారోగ్యాలు కలిగి, కుటుంబ సభ్యులతో ఆనందంగా మిగిలిన జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖ తరపున వారికి మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఎఆర్ డియస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, ఆర్ఐ లు రాజశేఖర్, డానియెల్, సురేష్, రిటైర్డ్ అవుతున్న అధికారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తూ

**-తాగి గొడవలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానం**



**జహీరాబాద్, మార్చ్ 31(ప్రజా జ్యోతి న్యూస్)ః**
గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం మరియు శాంతిభద్రతల పరిరక్షణ గురించి తీర్మానం. గ్రామ ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సౌభాగ్యం మరియు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, గౌసబాద్ తాండా గ్రామ పంచాయతీ, గ్రామ పెద్దలు కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో పెరుగుతున్న మద్యపాన అలవాట్లు, దానివల్ల జరుగుతున్న అల్లర్లు, కుటుంబ కలహాలను అరికట్టేందుకు నేటి నుండి మా గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తున్నాము. ఈ క్రమంలో ఈ క్రింది నిబంధనలు తక్షణమే అమలులోకి వస్తాయి మద్యం విక్రయాలపై నిషేధం గ్రామంలో ఎవరైనా మద్యం (బెల్ట్ షాపులు) విక్రయించినా లేదా నిల్వ ఉంచినా వారిపై భారీ జరిమానా ?200000 విధించ బడుతుంది. నిబంధ నలను అతిక్రమిస్తే పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం తాగి గొడవలు చేయడం ఎవరైనా మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో లేదా ఇళ్లలో గొడవలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, వారిని గ్రామ బహిష్కరణ లేదా పోలీసులకు అప్పగించడం వంటి చర్యలు తీసుకో బడతాయి. ఉల్లంఘనలకు పాల్పడిన వారికి గ్రామ కమిటీ నిర్ణయించిన మేరకు ళిఉదాహరణకు ?5,0000 వరకురి జరిమానా విధించబడుతుంది. సామాజిక బాధ్యత గ్రామ అభివృద్ధికి, ప్రశాంతతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎవరైనా మద్యం విక్రయిస్తున్నా లేదా తాగి గొడవ పడుతున్నా వెంటనే గ్రామ పంచాయతీకి సమాచారం అందించాలని కోరుతున్నాము. గ్రామస్తు లందరూ ఏకగ్రీవంగా తీసుకున్న తర్వాత ఈ నిర్ణయాన్ని గౌరవించి, మా గ్రామాన్ని మద్య పాన రహిత మరియు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# పదవీ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతలకే పరిమితం

**-- ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, మార్చి 31:**
పదవీ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతలకే పరిమితమని, సమాజంతో



వారి అనుబంధం ఎల్లప్పుడూ కొన సాగాలని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీ వరెడ్డి అన్నారు. నారాయణ ఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నారాయణఖేడ్ సబ్ఇన్‌స్పెక్టర్‌గా సేవలందించిన మొగులయ్య పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో దీర్ఘకాలం నిస్వార్థంగా సేవలందించిన మొగులయ్య సేవలు ప్రశంసనీయమని అన్నారు. నారాయణఖేడ్‌లో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన చూపిన కర్తవ్యనిష్ఠ, అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.అనంతరం మొగులయ్య మరియు వారి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు బాణాపురం రాజు, షారుక్ ఖాన్, నాయకులు శంకర్ ముదిరాజ్, తుర్కపల్లి సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## మద్యం బానిసనికి రోడ్డున పడుతున్న కుటుంబాలు

**- మద్యం పై ఉక్కుపాదం అవసరం**

**- బెల్ట్ షాపులకు మద్యం తరలింపు అరికట్టాలి**

**- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్**

**- రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 31:** ప్రస్తుతం సమాజంలో మద్యం



బానిసత్వం రోజు రోజుకు పెరుగుతూ అనేక కుటుంబాలను రోడ్డున పడేస్తోందని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం వ్యసనం కారణంగా కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, మహిళలు మరియు పిల్లలపై హింస పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. రోజువారీ కూలీలు సంపాదించిన డబ్బును మద్యం కోసం ఖర్చు చేస్తుండటంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామాలు, తాండాలలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు మద్యం వినియోగాన్ని మరింత పెంచుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ బెల్ట్ షాపులకు తెల్లవారుజామున నుండే మద్యం సరఫరా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అలాగే యువత మద్యం బానిసత్వానికి లోనవకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడాలంటే మద్యం పై ఉక్కుపాదం అవసరమని ఆయన స్పష్టం చేశారు. మద్యం మత్తులో విషాదకర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కంగ్టి మండలం చౌకన్‌పల్లి గ్రామంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగిన ఘటన చోటుచేసుకుందన్నారు. ఇలాంటి ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఎక్సైజ్ శాఖ వెంటనే స్పందించి మద్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని డిమాండ్ చేశారు.

## జిల్లా హజ్ యాత్రికుల "టీకా శిబిరం" విజయవంతం



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 31:** మెదక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం, జిల్లా హజ్ సొసైటీ సహకారంతో మెదక్ జిల్లా నుండి ఎంపికైన 33 మంది హజ్ యాత్రికుల "టీకా శిబిరం" మంగళవారం నాడు మెదక్ జిల్లా ఆసుపత్రి లో నిర్వహించారు . ఇట్టి శిబిరంలో యాత్రికులకు సంబంధించిన అన్ని రకాల అవసరమైన వైద్య పరీక్షలు చేసిన అనంతరము వారికి టీకాలు వేయించడం జరిగినది. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీతా దేవి మరియు జిల్లా వ్యాక్సిన్ అధికారి మాధురి పర్యవేక్షణలో టీకా శిబిరం నిర్వహిం కార్యక్రమంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తోపాటు జిల్లా హజ్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఎజాజుద్దీన్, మెదక్ జిల్లా హజ్ సొసైటీ సభ్యులు ఎండి రియాజుద్దీన్, సాబీర్, జైన్ ఉల్ అబెదీన్ స్వచ్ఛందంగా పాల్గొని హజ్ యాత్రికుల టీకా శిబిరం విజయవంతం కావడంలో తమవంతుగా సహకారం అందించారు.




## ఖేడ్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలి

**- ఖేడ్ మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 31:** నారాయణఖేడ్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నగేష్ షెట్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2026--2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ అంచనాలు, అలాగే 2025--2026 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టి ఆమోదించినట్లు తెలిపారు. నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ఈ బడ్జెట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రతి వార్డు అవసరాలను




గుర్తించి నిధులను పారదర్శకంగా వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్, కమిషనర్ జె. జగ్జీవన్, మేనేజర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి

**-పాఠశాల, అంగన్వాడి కేంద్రాలపై కలెక్టర్ ప్రావీణ్య సమగ్ర పరిశీలన**




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : మార్చి 31:** జిల్లాలో విద్యా, శిశు సంక్షేమ సేవల అమలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి వసతులు, సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు. మొదట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదుల పరిస్థితి, పరిశుభ్రత, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పాఠశాల పరిసరాలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. భోజనం బాగుందని విద్యార్థులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని వంటగది, పరిశుభ్రత, పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలకు గుడ్డు, ఇతర పౌష్టికాహారం అందుతున్నదా అని ఆరా తీశారు. చిన్నారుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సరైన మోతాదులో పోషకాహారం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, చల్లని వాతావరణం కల్పించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, ఇండ్ల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిమ్మట మోనిన్ పరిశ్రమను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ పరిశ్రమలో అమలవుతున్న భద్రతా చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో వేణుగోపాల్, సర్పంచ్ అనంతరెడ్డి, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

**- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**

**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 31 :** ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో చేసిన సేవలే తమకు గుర్తింపునిస్తాయని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఉద్ఘాటించారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో పశుసంవర్ధక శాఖలో విలేజ్ లైవ్ స్టాక్ ఆఫీసర్గా 29 సంవత్సరాలు సేవలు అందించి ఉద్యోగ విరమణ గావిస్తున్న కోటాల హరి శంకర్ అభినందన సభ కార్యక్రమంలో మాట్లాడారు. వెటర్నరీ ఉద్యోగులు నోరులేని మూగజీవాల సంరక్షణ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ గ్రామంలోని రైతుల ప్రజల ఆదరాభిమా నాలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా వెటర్నరీ అధికారి వెంకటయ్య టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి హరిశంకర్ దంపతులను శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఎండి ఇక్బాల్




పాషా, ఉపాధ్యక్షులు యండి ఫజులుద్దీన్, కోటి రఘునాథరావు, సంయుక్త కార్యదర్శి శివాజీ, వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బిస గోపాల్, లింగమూర్తి, టీఎన్జీవో ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, వెటర్నరీ డాక్టర్లు రేఖ, కావ్య, సుదర్శన్, చెన్నయ్య తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# నీళ్లు లేక ఎడారైన మంజీరా పంటలు చేతికొస్తున్న నీళ్లు వదలని ప్రభుత్వం వైనం

**- విలవిలలాడుతున్న రైతన్న- 0.3 టీ ఎంసి నీళ్లు వదలకుంటే పెద్ద ఎత్తున ముట్టడి చేస్తాం**

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం**



**కొల్చారం ( ప్రజాజ్యోతి) మార్చి 31 :**
మంజీరా నది చుక్క నీళ్లు లేకపోవడంతో ఎడారి ప్రాంతాన్ని తలపిస్తుందని... సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ ఆయకట్టుకు 0.3 టీఎంసీల నీటిని విడుదల చేసి సుమారు లక్ష ఎకరాల్లో పంటలను కాపాడి, రైతులను ఆదుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో మండల పార్టీ నాయకులతో కలిసి మంజీరా నదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసి రెండు పంటలు పండించే అవకాశం కల్పించారని తెలిపారు. ఈ రబీ సీజన్లో ప్రభుత్వం సింగూర్ నీటి విడుదలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో పంటలు సాగు చేశారని, తీరా ఇప్పుడు నీళ్లు లేక ఎండిపోతున్నాయన్నారు. తాను అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావించడంతో నీటి విడుదల కోసం జీవో ఈనెల 23వ తేదీన విడుదలైనప్పటికీ నీటిని విడుదల చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ఈ సీజన్లో సింగూర్ నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంటలు పొట్టదశలో ఉన్నందున వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు మోత్కు మల్లేశం, అరిగే విజయ్ కుమార్, పుర్ర ప్రభాకర్, మాజీ సర్పంచులు గోదావరి, చిట్యాల యాదయ్య, చలం యాదగిరి, ఉప సర్పంచులు ఆర్య రవీందర్, చిట్కుల సురేష్, సోమ నరసింహులు, సురేష్ గౌడ్, ధనరాజ్, వెంకట్రాంరెడ్డి, బాబయ్య, సిద్ధప్ప, సిద్ధిరాములు, తదితరులు పాల్గొన్నారు.



# సిత్యా తండాలో బోరు త్రవ్వకం

**- తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 31:**
బిక్యా తండ గ్రామపంచాయతీ పరిధిలోని సిత్యా తండలో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లారు. వారి సహకారంతో,గ్రామ సర్పంచ్ నేనావత్ విజయ నాయక్,ఉప సర్పంచ్ దేవరాజ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం సిత్యా తండలో బోరు త్రవ్వకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డ్ సభ్యురాలు శారద,గోపాల్ నాయక్,మాజీ వార్డ్ సభ్యులు కిషన్ నాయక్,సుశీల,సురేష్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్,మాజీ వార్డ్ సభ్యులు సుశీల రవి నాయక్, పింకు నాయక్,రాజు నాయక్,వేణు నాయక్,దేవుల నాయక్,బిక్య నాయక్, సురేష్ నాయక్,లాలూ నాయక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు తక్షణ చర్య తీసుకున్న నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# సెగ్మెంట్ కు రూపాయి కూడా కేటాయించలేదు

**ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**పథకాల్లో గండి కొడుతున్న ప్రభుత్వం**

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆరోపణ**





**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 31:** ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఉపాధి హామీ పథకంతో ముడి పెట్టకుండా 5 లక్షల రూపాయల బిల్లు చెల్లించాలని ఎస్సీ ఎస్టీలకు 6 లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మండలం లోని తుక్కాపూర్ గ్రామంలో ఇంద్రమ్మ పథకం కింద నిర్మించిన రెండు ఇళ్ళను దానయ్య- యశోద దంపతులు, బాలయ్య - బుజ్జమ్మ దంపతుల ఇళ్లను గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరి శంకర్ గుప్త తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇండ్లకు సంబంధించి మూడు లక్షల రూపాయలు మాత్రమే బిల్లు వచ్చిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మరో రెండు లక్షల్లో 50 వేలు ఉపాధి హామీ పథకం కింద ఇస్తామంటున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. దాంతో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలని చూడకుండా... ప్రజలకు వచ్చే పథకాల్లో గండి కొట్టాలని చూస్తుందని అన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండాచర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఇటీవల అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రతి నియోజకవర్గానికి ఐదు కోట్ల రూపాయలు కేటాయించి నట్లు తెలిపారని, కానీ నర్సాపూర్ నియోజకవ ర్గానికి ఒక్క రూపాయి కేటాయించ లేదన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రావడానికి టేలెండు ఉండడంతో సక్రమంగా నీరు రావడంలేదని, 18 కోట్ల రూపాయలతో సపరేట్ లైన్ వేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు మోత్కు మల్లేశం, వినోద్ నాయక్, యోహాన్, అరిగే విజయ్ కుమార్, పుర్ర ప్రభాకర్, మాజీ సర్పంచులు గోదావరి,వేమారెడ్డి, చిట్యాల యాదయ్య, చలం యాదగిరి, ఉప సర్పంచులు ఆర్య రవీందర్, చిట్కుల సురేష్, సోమ నరసింహులు, గౌరీ శంకర్, సురేష్ గౌడ్, ధనరాజ్, వెంకట్రాంరెడ్డి, బాబయ్య, సిద్ధప్ప, సిద్ధిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

**-ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలి**

**-గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ):**
99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేం దుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు.గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితా చదివి వినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తు లను స్వీకరించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.

# గౌడ సంఘం మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పుష్పలత గౌడ్



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 31 :**
తెలంగాణ గౌడ సంఘం మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన పాల్వంచ పుష్పలత ( విజయ ) ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పల్లె రామచంద్ర గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని బలపరచాలని సూచించారు. గౌడ సంఘం ఆశయాలు, లక్ష్యాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తానని పాల్వంచ పుష్పలత తెలిపారు.

# రేషన్ కార్డు ఉన్నవారికి శుభవార్త

**మూడు నెలల బియ్యం ఒకేసారి**

**పౌర సరఫరాల శాఖ**

**కల్హేర్.31.మార్చి. ప్రజా. జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్. లోని అన్ని గ్రామాల ప్రజలకు గొప్ప శుభవార్త రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది పౌర సరఫరాల శాఖ అందించిన వివరాల ప్రకారం ఏప్రిల్ నెలలో ఇవ్వడం జరుగుతుందని ప్రకటన చేసినది అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడు కచ్చితంగా రేషన్ కార్డ్ బియ్యం పథకాన్ని ఉపయోగించుకోవాలని తెలుపుచున్నారు.

# భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా ఎంపికైన భూక్య సంగీత

**నర్సింహులపేట,మార్చి31(ప్రజాజ్యోతి):** భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ నర్సింహులపేట మండలం గ్యామతండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్యా సంగీత ఎంపికైనట్లు సోమవారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు ప్రకటించిన జాబితాలో తన పేరును ఖరారు చేసి బాధ్యతలు అప్పజెప్పినట్లు భూక్య సంగీత మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తన పేరును ప్రతిపాదించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గంగాదరి కొమురయ్య ఈ మధ్యనే గుండెపోటుతో మరణించడం జరిగింది. తన కుటుంబానికి గాడిపెల్లి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు 1995-96 బ్యాచ్ 17500/- రూపాయలు కొమురయ్య కుటుంబానికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రంలో నగేష్, రవీందర్, సోమన్న,ఇస్మాయిల్, శివయ్య,రాజిరెడ్డి, ా.సంపత్, బీసు యాకన్న, ం.ఎ. కాశీం, నర్సయ్య, అశోక్, విజయ్, బ్రహ్మం, జగదీశ్, మల్సూర్,ఎ.రమేష్,యాకుబ్, గందసిరి శ్రీను, కరుణాకర్, యాకుబ్ అలీ, లింగయ్య, హైమవతి, =. శ్రీను,మిత్రులు పాల్గొన్నారు.

# గోవా సీఎం ప్రశంసలు అందుకున్న పర్వతారోహకుడు భూక్య యశ్వంత్



**మరిపెడ,మార్చి31(ప్రజాజ్యోతి):** తెలంగాణకు చెందిన యువ భారతీయ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ తన సాహసయాత్రలతో మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవల గోవా రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆయన గోవా ముఖ్యమంత్రి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం యశ్వంత్ హర్ శిఖర్ పర్ తిరంగా అనే ప్రతిష్టాత్మక మిషన్‌ను కొనసాగిస్తున్నారు. ఈ మిషన్ లక్ష్యం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించడం, అలాగే ప్రపంచంలోని ఏడు ఖండాల ఎత్తైన శిఖరాలను చేరుకుని ప్రతి శిఖరాగ్రంపై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం. ఈ క్రమంలో యశ్వంత్ గోవాలోని ఎత్తైన శిఖరం సోన్సోగోర్‌ను విజయవంతంగా అధిరోహించారు. తన పర్వతారోహణ ప్రయాణంలో ఎదురైన సవాళ్లు ,,అనుభవాలు, తీసుకున్న ఫోటోలను ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి యశ్వంత్ ధైర్యం, అంకితభావం మరియు సాధించిన విజయాలను ప్రశంసించారు. ఆయన ప్రయాణం దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు - నిందితుడు అరెస్ట్

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 31:** తూప్రాన్ మండలం గౌడిగూడెంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు మరోసారి దూకుడు చూపించారు. ఈ కేసులో గ్రామానికి చెందిన వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తూప్రాన్ ఎస్ఐ గంగారాజు వెల్లడించారు. ఇప్పటికే పలు ఇసుక అక్రమ రవాణా కేసుల్లో నిందితుడిగా ఉన్న అతడిని తాజాగా మళ్లీ అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు



తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగారాజు హెచ్చరిస్తూ, తూప్రాన్ మండలంలో అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే వారెవ్వరైనా కఠిన చర్యలు తప్పవని, ఇలాంటి కార్యకలాపాలపై పోలీసుల నిఘా మరింత కట్టుదిట్టంగా కొనసాగుతుందని అన్నారు.

# ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్న 290 కోట్ల మహిళలు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 31:** మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో కల్పించిన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 290 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని నారాయణఖేడ్ డీఎం సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా ప్రయాణికులను సత్కరించి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ..మహిళల కోసం ప్రవేశపెట్టిన ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు దాదాపు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిపో



అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూల్ క్యాస్ట్ యువతి యువకులకు గొప్ప అవకాశం.రూ.8.92 కోట్ల రుణాలు కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఎస్ సీ. అభివృద్ధి శాఖ అధికారి రామచారి**

**కల్హేర్. 31.మార్చి. (ప్రజా జ్యోతి ):** సంగారెడ్డి జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 644 మందికి రూ.8.92 కోట్ల ఆర్థిక రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రామాచారి తెలిపారు. అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఏప్రిల్ 8 ఒఎఫ్.ఎడ్ ఫ్ వ్ర.ఎడ్ ఫ్ ఎఎెం.ఎ్ర్వస్ర.ఫ్ర్వ శీజ.అఅ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు..సంబంధిత దరఖాస్తు పత్రాలను మండల ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలను అందించాలని సూచించారు.. జిల్లాలోని ఈ యువతీ యువకులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎటువంటి



అవకాశాన్ని చదివినగం చేసుకోవాలని అలాగే తమ అభివృద్ధి కొరకు తమ పరిసరాలలో మ్యాన్ పవర్ క్రియేట్ చేయడానికి మంచి అవకాశం అని తమకు అందిస్తున్న ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని. పూర్తి వివరాల కొరకు ఎంపీడీవో. పరిధిలోని అభ్యర్థులు మున్సిపల్ కమిషనర్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకొని వెన్ను వెంటనే ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ముందుకు రావాలని తెలపడం జరిగింది.

# ఐఎఫ్ టీయు జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కే.మదార్**




**బయ్యారం,మార్చి 31. ప్రజా జ్యోతి:** భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ కరపత్రాలను మంగళవారం బయ్యారం మండల మాతవైష్ణవి టైల్స్ ఫ్యాక్టరీలో,కాచనపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఫ్ట్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్ కే.మదార్ మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తూ,కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలలో 15కార్మిక చట్టాలను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా సవరణ చేసిందని, ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన యావత్ భారత దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడావ్యాపారస్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న బయ్యారంలో జరుగు ఐఎఫ్ టీయు మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నంతరెడ్డి,భాస్కర్ రెడ్డి,సావడిదుర్గాప్రసాద్,ఆదినారాయణ,కోటేష్,పద్మ,రాజు,మనోజ్ బాబు, చంద్,వెంకటేష్,లక్ష్మీపతి,శివ తేజ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.